# జానకి రాముడు



“రేపల్లె వాడలోపల గోపాలుని కథలు విన్న
కొండల వంటి పాపములు తొలగి శుభములు
చేకూరును శ్రీహరిని నోటపాడిన విన్నా”.....

యనుచు మజ్జిగ చిలుకుతూ కృష్ణకందార్థాలను రాగాలాపనగా పాడుకుంటున్న పార్వతమ్మగారి మనసు ఒక క్షణం పాటు ఆ చిన్నికృష్ణుడే బుడిబుడి నడకలతో వచ్చి, చిన్నారి చేతులతో వెన్నకుండలో చేతులు పెట్టి తింటున్నట్లుగ ఊహించుకుని ఎంతో పరవశంగా తను చేస్తున్న పనిని ఆపి ఆలోచనల్లో మునిగిపోయింది. ఇప్పటికి పన్నెండేళ్ళనించి ఎదురు చూస్తున్నా, ఆ పరమాత్ముడు ఆమె మొర ఆలకించటం లేదు. ఆమె కోరికల్లా ఒక్కటే, ఒక ముద్దుల మనవడ్ని తన కనులారా చూసి నిశ్చింతగా దైవసన్నిధికి చేరాలన్నదే ఆమె ఆశ.

వారిది తరతరాలుగ సిరిసంపదలు, పాడిపంటలతో విలసిల్లుతున్న వంశం. గుంచి నియమనిష్ఠలు గల సత్సంప్రదాయం వారిది. పార్వతమ్మకు ఒక్కగా నొక్క కొడుకు రామశర్మ చిన్నతనంలోనే ఆమె భర్త పరమపదించటంతో తండ్రి ప్రేమకు దూరమైన కొడుకును తల్లీ తండ్రీ ఆమే అయి ఎంతో అల్లారుముద్దుగా పెంచి పెద్దచేసి చక్కని చుక్కయినటువంటి జానకినిచ్చి పెళ్ళి చేసింది.

అప్పటికి జానకి ఆ ఇంట అడుగుపెట్టి పన్నెండేళ్లయింది. ఆమె ఎంతో గుణవతియై, అణకువతో శ్రద్ధగా అత్తగారికి సేవచేస్తూ, భర్త ప్రేమాదరణలు పొందిన జానకికి సంతానవతి అయ్యే భాగ్యం మాత్రం కలుగలేదు. పార్వతమ్మ ఎంతో ఓర్పుగా కోడలి చేత అన్ని నోములు, వ్రతాలు చేయించింది. కొడుకు కోడలి చేత ఎన్నో తీర్థయాత్రలు చేయించింది. ప్రతి దేవుడికి మొక్కించింది. కనపడ్డ స్వాముల్ల వారందరిచేత మంత్రబద్ధమైన తాయత్తులు కూడా కట్టించింది. కాని ఏం లాభం? మంత్రాలకు చింతకాయలు రాలుతాయా? ఈ నగ్న సత్యం పాపం! పార్వతమ్మ గ్రహించలేకపోయింది.

సంతానప్రాప్తి కోసం జానకి ప్రతిరోజు మహా

పి.యస్.ఆర్. శ్రీదేవి

పూజలు, ఉపవాసాలు ఎంతో నిష్ఠతో చేసినా ఏ దేవత కరుణించలేదు సరికదా! ఎంతో వాత్సల్య పూరితంగా చూసుకునే అత్తగారిలో ఏదో మార్పు గమనించసాగింది. పార్వతమ్మకు రోజురోజుకు కోడలిపట్ల అసహనం పెరిగి, తమ వంశం నిలువదేమోనన్న దిగులు కలిగింది. తన కోడలి కడుపునఒక కాయ కాయాలని ఎదురుతెన్నులు చూసిన పార్వతమ్మ విసుగుచెందటంతో జానకి పట్ల ద్వేషభావం మొదలైనది. ఆమెకు మనవడి మీద ఆశ అడుగంటసాగింది.

చెల్లెల్ని చూసిపోదామని పొరుగూరునుంచి పార్వతమ్మ అక్క రావడంతో తనబాధంతా అక్కకు వెల్లడించుకోగా,ఆమెచెప్పినసలహాప్రకారం రామశర్మకు మరొక పెళ్ళిచేయాలని నిర్ణయించుకున్నది. దానితో పార్వతమ్మ మరొక వివాహం చేసుకుని బిడ్డల్ని కని తమ వంశం నిలబెట్టమని ప్రాధేయపడుతూ కొడుకును ప్రతిరోజు పోరసాగింది. మొదట ఒప్పుకోక పోయినా, తరువాత తల్లిబాధను అర్థంచేసుకున్న రామశర్మతమవంశం తనతోనే అంతరిస్తుందేమోనన్న ఆలోచన అతని మనసును తొలిచివేయగా గత్యంతరంలేక తన అంతరాత్మకు వ్యతిరేకమైనా తల్లిని తృప్తిపరచుటకు వేరే పెళ్ళికి ఒప్పుకున్నాడు. కోడలికి ఈ సంగతి తెలిస్తేన తమ ఆలోచనకు అడ్డు తెరవేస్తుందేమోనన్న భయంతో ఒకరోజు పార్వతమ్మ కోడల్ని పిలిచి"అమ్మాయి, మీ వూరిలోనున్న వేణుగోపాలస్వామిని నిష్ఠతో పూజించి నలభై రోజుల పాటు ప్రదక్షిణ లుచేస్తే బిడ్డలు పుడతారని విన్నాను కాబట్టి నువ్వు మీ తల్లిదండ్రుల దగ్గరకు వెళ్ళి ఆ కార్యమును పూర్తిచేసుకుని రామ్మా" అని చెప్పింది. అసలు విషయం తెలియని జానకి భర్త అంగీకారంతో పుట్టింటికి వెళ్ళింది.

పొరుగూరిలో బడిపంతులైన రాఘవయ్యగారి మూడవ కూతురు శాంతి అనే అమ్మాయి ఉన్నట్లు తన అక్క ద్వారా తెలుసుకున్న పార్వతమ్మ ఆమెను చూసివచ్చి శాంతి మంచి రూపవతి కావడంచేత ఆ సంబంధాన్నే ఖాయపరిచింది. అక్క చెప్పేదు మాటలు విని పార్వతమ్మ కొడుకు వద్దని వారిస్తున్నా అసలువిషయందాచి తన పెద్దకోడలు ప్రమాద వశాత్తు చనిపోయినట్లుగ వారిని నమ్మించింధి. పేదవాడైన తన తండ్రి కట్నకానుకలు ఇవ్వు కోలేరనిఅర్థంచేసుకుని రెండవ పెళ్ళి అయినాసమ్మతించింది, శాంతి. వారిద్దరి వివాహం అనుకున్న విధంగా జరిగిపోయింది.

కాపురానికి వచ్చిన శాంతి, తన భర్త,పెద్ద భార్య కలిసివున్న ఫోటోను చూసిన ఆమెకు చనిపోయిన

**తన సవతి బ్రతికుందా? అదే నిజమైతే తనని ప్రాణ ప్రదంగా చూసుకుంటున్న తన భర్త తనకి ఎందుకు అబద్ధం చెప్పినట్లు?**


తన సవతి జానకి పట్ల ఎంతో గౌరవభావం ఏర్పడింది. ధనానికి పేదరాలైనా గుణానికి పేదకాని శాంతి జానకికేమీ తీసిపోలేదు. కొద్దికాలంలోనే తన పనిపాటలతో పూజా పునస్కారాలతో అత్తగారి మన్ననలందుకుని, భర్తకు తన ప్రేమ నందించి పెద్దభార్యని మరపింపజేసింది. కొత్తకోడలు శాంతి అడుగుపెట్టడంతో పార్వతమ్మకు మళ్ళీ మనవడి మీద ఆశలు చిగురించాయి. ఇంత పెద్ద ఇంటికి కోడలిగా రావటం అనేది కలలోనైనా ఊహించని శాంతి తనకు కలిగిన భాగ్యానికి ఎంతో మురిసిపోయింది.

ఇలావుండగా ఒక చల్లని సాయంకాలపు వేళ వసారాలో కూర్చుని పూలమాల కడుతున్న శాంతి వాకిట్లో బండిలోనుండి దిగుతున్న వ్యక్తిని పరికించి తన సవతిగా గుర్తించి ఒక క్షణం నిర్ఘాంతపోయింది. తను చూస్తున్నది కలో నిజమో అర్థం కాని అయోమయ స్థితి ఏర్పడింది. "తన సవతి బ్రతికుందా?" అదే నిజమైతే తనని ప్రాణప్రదంగా చూసుకుంటున్న తన భర్త, దేవతలాంటి తన అత్తగారు తనకి ఎందుకు అబద్ధం చెప్పినట్లు" అని తనలో తను ప్రశ్నించుకుని దేనికీ సమాధానం దొరకక నిశ్చేష్టురాలై బొమ్మలా నిల్చుండి పోయింది.

ఏమీ ఎరుగని జానకి భక్తిశ్రద్ధలతో వేణుగోపాలస్వామి పూజలు ముగించుకుని తీర్థప్రసాదాలతో అత్తవారింటికి చేరి లోనికివెళ్లబోతూ వసారాలో తన వైపే మంత్రముగ్ధలా చూస్తున్న కొత్త వ్యక్తిని చూస్తూ లోపలికి వెళ్ళి ఏమండీ... అని తన భర్తని ఎంతో ఆప్యాయంగా పిలిచింది. ఉయ్యాల బల్లమీద కూర్చుని ఏదో ముచ్చటించుకుంటున్న తల్లీ కొడుకులు ఆ పిలుపును విని జానకి గొంతుగా గుర్తించి ఖంగుతిన్నారు. ఇంతలో లోనికి వచ్చి వారిద్దరి ముఖాలలో తత్తరపాటు గమనించని జానకి కుశల ప్రశ్నలు వేసి వసారాలో నిల్చున్న అమ్మాయి ఎవరని అడిగింది.

అంతలోకే పార్వతమ్మ తేరుకుని గంభీరంగా మారిపోయి, జరిగినదంతా జానకికి చెప్పి, కేవలం వంశం నిలపటం కోసమే తను ఈ పని చేసిందని, జానకి తమ వంశం నిలుపలేకపోయినందువల్ల ఆ ఇంట్లో తన స్థానం కోల్పోయిందని అందువల్ల ఇక ఆ ఇంట్లో జానకి ఉండటం అనవసరమని ఖచ్చితంగా తేల్చిచెప్పింది. అత్తగారి మాటలకు నివ్వెరపడి పోయిన జానకి విలపిస్తూ భర్త కాళ్ళమీద పడి—

"ఏమండీ! నేను మీ వంశం నిలపక పోవటం



నా తప్పుకాదు, కేవలం నా దురదృష్టం, ఇందుకు మీరుచేసిన పనికి నేనేమీ బాధపడను, మీ మనసుకు కష్టం కలిగేవిధంగా నేనెన్నడూ ప్రవర్తించను. దయచేసి ఈ ఇంటినుంచి వెళ్లమని అనవద్దు. రోజు మిమ్మల్ని చూసుకునే భాగ్యం కలుగచేయండి. అంతే చాలు'' అని ప్రాధేయపడ్డది. రామశర్మకు ఏమిచెప్పాలో తోచక మౌనంగా బయటికి వెళ్ళిపోయాడు. భర్త మౌనాన్ని అంగీకారంగా తలంచిన శాంతి, జానకిని లేవనెత్తి ''అక్కా నన్ను మన్నించు నేనే పాపము ఎరుగను నీవు బ్రతికివున్నట్లు ఏమాత్రం తెలిసినా నేను ఈ పెళ్ళికి అంగీకరించేదానను కాను, నీవు ఈ ఇంటినుంచి దూరమైన క్షణం నుంచి నాకు మనశ్శాంతి వుండదు'' అని ఎంతో బ్రతిమిలాడింది. శాంతి మాటలువిన్న పార్వతమ్మ మరేమీ మాట్లాడలేక పోయింది. సాధారణంగా సవతులపోరుగురించి విన్న జానకి, తనసవతి శాంతిమాటలకు ఎంతో ఆశ్చర్యపడి, కొంత ఓదార్పు పొందింది. ఆ క్షణం నుంచి జానకి, శాంతి ప్రేమగా సొంత అక్కాచెల్లెళ్ళ వలె మెలగసాగారు. ఎలాగైతేనేమి కొద్దిరోజులలో ఆ సవతులిద్దరి సఖ్యత వలన ఊహించని విధంగా ఆ ఇంట్లో ప్రశాంతత ఏర్పడింది.

తను చేసిన పూజల ఫలితంగా తన వలన కాకపోయిన శాంతి వలననైనా ఈ వంశం నిలువాలని మనసారా ఆ భగవంతుణ్ణి ప్రార్థించసాగింది జానకి.

ఆమె చేసే ఉపవాసాల వల్లనైతేనేమి చేసిన పూజలు ఫలించలేనందున దిగులు వల్లనైతేనేమి జానకి ఆరోగ్యం రోజురోజుకు క్షీణించసాగింది. జానకిలో వస్తున్న ఈ మార్పును చూసి తల్లీ కొడుకులు

ఏ విషయం తెలియని రామశర్మ ఆదుర్దాగా ఫలితం కోసం ఆసుపత్రికి పరుగున వచ్చాడు. కాని ఏమిటూ ఫలితం? ఒకవైపు విషాదం! మరొకవైపు ఆనందం!

కంగారుపడి డాక్టరుని పిలిపించి చూపించగా జానకి మూడునెలలగర్భవతియని తెలిసింది. అసలు జానకి పుట్టింటికి వెళ్ళేనాటికే నెల తప్పిందన్న విషయం అప్పుడు ఎవ్వరూ తెలుసుకోలేనందునకు ఎంతో పశ్చాత్తాప పడినారు అందరు. జానకి గర్భవతన్న విషయం విని శాంతి రామశర్మ చాలా సంతోష పడినారు. ఇక పార్వతమ్మగారి సంగతి చెప్పనే చెప్పనక్కరలేదు.

వయసు మీరిన తరువాత వచ్చిన గర్భం వలన ఎంతో జాగ్రత్తగా చూసుకోవాలన్న డాక్టరు సలహా ప్రకారం జానకిని ఇంట్లో అందరు కంటికి రెప్పలా చూసుకోసాగారు. నీరసించిపోయిన జానకి శాంతి చేసిన సపర్యలతో మళ్ళీ కోలుకుంది. పార్వతమ్మ జానకిని ఎంతో గారాబంగా చూసుకుంటూ ఆమెకు ఏమి తినాలని వుందో అడిగి మరీ రకరకాలుగా చేసి పెడుతూ వుంది. ఐదవ నెల రావటంతోనే పార్వతమ్మ ఎంతో హడావుడి పడుతూ బంధువులందరిని ఆహ్వానించి ఎంతో ఘనంగాసీమంతంజరిపించింది. ఇలా వారందరి ఆనందోత్సాహాలతో కాలం ఇట్టె గడిచింది.

తొమ్మిది నెలల నిండిన జానకికి ఒక రోజు సన్నని నెప్పులు ప్రారంభమవటంతో ఆమెను ఆసుపత్రికి తీసుకుని వెళ్ళారు పార్వతమ్మ, శాంతి. ఇంకొద్ది సమయంలో తను పసిబిడ్డను చూడబోతున్నందుకు పార్వతమ్మకు చాలా సంతోషంగాను ఆత్రంగానువుంది. జానకిని పరీక్ష చేసిన డాక్టరు ఆమెకు రక్తం తక్కువ వుండటం వలన తక్షణం రక్తంఎక్కించకపోతే చాలా ప్రమాదమని చెప్పటంతో ప్రక్కనే వున్న శాంతి అక్కకు తన రక్తం తీసి ఎక్కించవలసినదిగా ముందుకు వచ్చింది. శాంతి రక్తదానం వలన జానకిలో చైతన్యం కలిగి కొద్దిసేపటిలోనే పెద్దనెప్పులు ప్రారంభమై, పండంటి కుమారుడ్ని ప్రసవించింది. పుట్టిన పసికందుని చూసి శాంతి, పార్వతమ్మ ఆనందానికి హద్దులేకపోయింది. కాని ఆనందం కొద్దిక్షణాలే నిలిచింది. ఇంతలోనే ప్రసవించిన జానకికి కొద్దిక్షణాల్లో ధనుర్వాతం రావటంతో డాక్టరు ఆమె బ్రతుకుతుందన్న నమ్మకం చెప్పలేక పోయారు. మరికొద్ది క్షణాల్లో తను చనిపోతానని తెలుసుకున్న జానకి తన ప్రక్కనే వున్న శాంతిని దగ్గరకు పిలిచి, తన పక్కలో నున్న పసికందును చేతుల్లోకి తీసుకుని తన్మయత్వంతో తనివితీరా ముద్దాడి తన చిన్నారి బిడ్డడ్ని పెంచలేకపోతున్నందుకు బాధపడుతూ శాంతి చేతులలో వుంచి, ''మనమందరము కలిసి వేయి కళ్ళతో ఎదురుచూసిన ఈ వంశాంకురాన్ని జాగ్రత్తగా పెంచేభారం నీదే చెల్లీ'' అని చెప్పి ప్రక్కనున్న అత్తగారికి ''ఈ వంశాన్ని నిలిపి మీ కోరిక తీర్చగలిగాను'' అని చెప్పి కడసారిగా ఆమెకు చేతులెత్తి నమస్కరించి ఎంతో మనశ్శాంతితో కొడుకువైపు చూస్తు శాశ్వతంగా కన్నుమూసింది జానకి....

ఏ విషయం తెలియని రామశర్మ ఆదుర్దాగా ఫలితం కోసం ఆసుపత్రికి పరుగున వచ్చాడు. కాని, ఏమిటి ఫలితం ఒకవైపు విషాదం! మరొక వైపు ఆనందం!

విషాదానందాలలో మునిగివున్న రామశర్మ చేతులలో పసికందును తెచ్చివుంచింది శాంతి. తన చేతులలోని పిల్లవానిని చూసిన వెంటనే అప్రయత్నంగా, అనాలోచితంగా ''వీడేనా జానకి రాముడు, మన వంశాంకురం''? అని అతని నోటివెంట వెలువడింది.

